REPUBLIC HINDUSTAN

RNI REG.NO. TELTEL/2021/83468

రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

ఆదివారం | 17.08.2025 | హైదరాబాద్ www.republichindustan.in

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER (NEWS • OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN

PUBLISHED FROM ADILABAD AND CIRCULATED TO NIRMAL | NIZAMABAD | KB-ASIFABAD | HYDERABAD | SIDDIPET | MANCHERIAL | PEDDAPALLY | WARANGAL | PALNADU |



యువతకు వల వేసిన

# బీహార్ సీఎం

పాట్నా, : బీహార్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి కూడా తానే ముఖ్యమంత్రి అవ్వాలని, తమ పార్టీనే మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పా టు చేయాలని నితీష్‌కుమార్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే కొన్ని కీలక హామీను ఆయన ప్రకటిం చారు. తాజాగా ఆయన శనివారం బీహార్‌లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉ పాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి,..

2వ పేజీలో...




అలాస్కా వేదికగా

అగ్రదేశాల

# భేటీ

2వ పేజీలో...

- సరదాగా మాట్లాడుకున్న ట్రంప్, పుతిన్
- సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్

వాషింగ్టన్, : ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్ధాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుం దని అంతా భావించారు. కానీ, అందు కు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భం గా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యా రు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరా నికి తొలుత ట్రంప్ చేరుకున్నారు.

హైదరాబాద్, : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బిసి రిజర్వేషన్లు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య వం టి సమస్యలు ఇప్పుడు కాంగ్రె స్‌కు సవాల్‌గా మారనున్నాయి. కబుర్లతో కాలక్షేపం చేస్తే ఇవి చుట్టుముట్టుకుంటాయి. సమ యం దగ్గర పడుతోంది. వీటిని ఎలా పరిష్కరిస్తారన్నది రేవంత్ సమర్థతపైనే ఆధారపడి ఉంటు ంది. దీనికితోడు పార్టీలోఐక్యత అన్నది డొల్లగా మారింది. మం త్రులు ఎవరికి వారు యమునా తీరం అన్న చందంగా ఉంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్ష నటరాజన్ పెత్తనం కూడా ఎక్కువగా కనిపిస్తోంది. సొంతంగా సమీక్షలు, పాదయా త్రలు చేస్తూ ఆమె పార్టీలో రాజకీయేతర శక్తిగా మారుతు న్నారు. జూబ్లీహిల్స ఉప ఎన్నిక లో గెవడంతో పాటు, బిసి రిజర్వేషన్లకు అనుగుణంగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ద్వారా పార్టీలో బలిమి..




రేవంత్‌రెడ్డికి సవాల్‌గా

# జూబ్లీహిల్స్

2వ పేజీలో...

- బిసి రిజర్వేషన్లతో పాటు...స్థానిక ఎన్నికలు
- గెలుపు కోసం బిఆర్ఎస్, బిజెపిల వ్యూహాలు



2వ పేజీలో...

తెలంగాణకు భారీ

# వర్ష సూచన

- వర్షలతో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ఆదిలాబాద్ జిల్లాలో దంచికొడుతున్న వానలు
- సింగూరు గేట్లు ఎత్తడంతో మూసుకున్న వనదుర్గామాత ఆలయం

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు.. వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉద్యోగస్తులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. అవపరమైతే తప్ప జనాలను బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు.



భారీ వర్షాలతో ప్రభుత్వం

# అప్రమత్తం

- ఎన్ డిఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలి
- ఎప్పటికప్పుడు జలాశయాలను అధికారులు పరిశీలిస్తూ ఉండాలి
- భారీ వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 16 : వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో సహాయక బృందాలు సిద్ధంగా ఉంచాలని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్ డిఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఉ న్నతాధికారులతో సిఎం మాట్లాడారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలిచ్చారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సూచించారు.

2వ పేజీలో...




సరోగసి పేరుతో

# శిశు విక్రయాలు

- పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ
- డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి

హైదరాబాద్, : దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ– సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు– పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ– సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

జూబ్లీహిల్స్ ఎన్నిక గులాబీకే

# మొగ్గు..!

హైదరాబాద్, : తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబో తోంది. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో మరణిం చారు. దీంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. గతేడాది కూడా కంటోన్‌మెంట్‌కు ఉప ఎన్నిక జరిగింది. ఇది కూడా బీఆర్ఎస్ స్థానమే. కానీ, ఉప ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ గెలిచింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌ను కూడా తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ చేస్తోంది. నిలబెట్టుకో వాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోం ది. ఈ నేపథ్యంలో తాజాగా మూడ్ ఆఫ్ ది పబ్లిక్ అండ్ పాపులేషన్ సంస్థ నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ సర్వే ప్రకారం, ప్రజల అభిప్రాయాలు,



- నేరుగా సీఎం రేవంత్ రెడ్డి పై ఆరోపణలు..
- బిల్లుల చెల్లింపులలో వివక్ష చూపుతున్నారంటూ ఆరోపణ...!
- పదవులు మీకే..పైసలు మీకేనా...అంటూ నిష్టూరం..!

డోస్ పెంచిన..

# రాజగోపాల్ రెడ్డి

మునుగోడు: ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దూకుడు పెంచా రు. ఈ సారి నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ పై ఆరోపణలు గుప్పించా రు. పదవులు తీసుకోండి.. కానీ పనులు చేసిన కాంట్రాక్టర్లకు పైసలు ఇవ్వండి.. మా మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దంటూ వ్యాఖ్యానించారు. నిన్న ఉదయం క్రెడాయి ప్రాపర్టీ షో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పరోక్షంగా రాజగోపాల్ పై సిఎం విమర్శలు చేసిన విషయం తెలిసిందే. రాజకీయాల్లో పదిమంది పోటీ పడినా.. కుర్చీ ఒక్కరికే దక్కుతుందని.. అది అన్నదమ్ములైనా.. ఇంకెవరైనా.. అంటూ కోమటిరెడ్డి బ్రదర్స్ ను ఉద్దేశించి సీఎం కామెంట్స్ చేశారు. ఆ తర్వాత మునుగోడులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి.. నేరుగా ముఖ్యమంత్రి పై విమర్శలు చేశారు. ఇంతకుముందు సీఎం పేరు ఎత్తకుండా విమర్శలు చేసిన రాజగోపాల్...ఈ సారి నేరుగా సీఎం పేరు చెప్పి మరీ విమర్శలు చేయడం.. అధికార పార్టీ వర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది..

# జూబ్లీహిల్స్ ఎన్నిక గులాబీకే మొగ్గు..!

మొదటిపేజీ తరువాయి...



పాలక పార్టీపై సంతృప్తి, అభ్యర్థులు ఎవరే ఆసక్తిని చాలా మంది కనబర్చారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత 18 నెలలుగా అధికారంలో ఉంది. సర్వే ప్రకారం, రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి విషయంలో 28.40% మంది మాత్రమే మద్దతు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు రూ.2500, విద్యార్థులకు స్కూటీ, తులం బంగారం, రూ.4 వేల పెన్షన్, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు అమలులో లోపాలు ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు. 'అప్పులు' అనే సాకుతో ఈ హామీలను నెరవేర్చడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. జూబ్లీహిల్స్‌లో విద్యుత్ కోతలు, తాగునీటి కొరత, రోడ్ల గుంతలు, వీధి లైట్ల సమస్యలు, పారిశుద్ధ్య లోపాలు ప్రజల అసంతృప్తికి కారణాలుగా నిలుస్తున్నాయి.సర్వే ప్రకారం, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా మాగంటి సునీతమ్మకు 46.60% మంది మద్దతు తెలిపారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యురాలిగా సునీతమ్మకు సానుభూతి ఓట్లు లభించే అవకాశం ఉంది. గోపీనాథ్ గతంలో ఈ నియోజకవర్గంలో మూడుసార్లు విజయం సాధించడం, స్థానికంగా ఆయనకు ఉన్న పట్టు ఈ అనుకూలతకు కారణం.కాంగ్రెస్ నుంచి అజారుద్దీన్, నవీన్‌యాదవ్ టికెట్ ఆశిస్తున్నారు. ఈ సర్వేలో అజారుద్దీన్‌కు 22.72%, నవీన్ యాదవ్‌కు 15.90% మద్దతు లభించింది. అజారుద్దీన్‌కు ముస్లిం సామాజిక వర్గం నుంచి బలమైన మద్దతు ఉంది, అయితే నవీన్ యాదవ్ కుల, మత, పార్టీలకు అతీతంగా స్థానికంగా మంచి సంబంధాలు కలిగి ఉన్నారు. కాంగ్రెస్‌లోఇద్దరి మధ్య టికెట్ కోసం పోటీ ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక కీలకం కానుంది. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి 4.54% మద్దతు ఉండగా, 12.5% మంది తమ అభిప్రాయం వెల్లడించకపోవడం గమనార్హం.సర్వేలో 65.90% మంది బీఆర్ఎస్ మేనిఫెస్టో హామీలను అమలు చేయగల సామర్థ్యం కలిగి ఉందని భావించారు. కాంగ్రెస్‌కు 17.04%, బీజేపీకి 3.40% మద్దతు లభించగా, 13.65% మంది ఈ అంశంపై నిర్ణయానికి రాలేదు. బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యం ఈ అభిప్రాయానికి బలం చేకూర్చింది. కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో నమ్మకం తగ్గడం ఈ ఫలితాల్లో స్పష్టమవుతోంది. ఇక పార్టీల పరంగా చూస్తే బీఆర్ఎస్‌కు 44.91%, కాంగ్రెస్‌కు 37.33% మద్దతు ఉంది. ఇతర పార్టీలకు 0.55%, నోటాకు 0.85% మద్దతు తెలిపారు. కానీ 13.02% మంది తమ అభిప్రాయాన్ని తెలపలేదు. బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు, గత పాలన ఘనతలు అనుకూల కారకాలుగా ఉన్నాయి. అయితే, కాంగ్రెస్ అధికారంలో ఉండటం, స్థానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకునే అవకాశం దానికి బలం చేకూర్చుతోంది. ప్రజల్లో ఒక వర్గం 'అధికార పార్టీకి ఓటు వేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయి' అనే భావనలో ఉంది.

# రేవంత్‌రెడ్డికి సవాల్‌గా జూబ్లీహిల్స్

మొదటిపేజీ తరువాయి...



చాటుకోవడం ద్వారా సిఎం రేవంత్ తన స్థానాన్ని పదిలలం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్నిక కాంగ్రెస్ నేతలకన్నా సిఎం రేవంత్‌కు జీవన్మరణ సమస్యగా మారింది. ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు. ఇప్పటికే రేవంత్‌పై ముప్పేట దాడి చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతే బంతాట ఆడు కుంటారు. అలాగే పదిమంది ఎమ్మెల్యలే వ్యవహారంలో తేడావచ్చి ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి మైనస్ కాగలదు. అందుకే సాధారణ ఎన్నికల కన్నా, ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికలు సవాల్‌గా మార నున్నాయి. బిసి రిజర్వేషన్ల ప్రకటించి, కేంద్రానిదే తప్పంటూ బట్టకాల్చి మీదవేసే ప్రయత్నాలు కూడా ఫలించవని తెలుసుకోవాలి. బిజెపి ఈ విషయంలో రేవంత్‌ను చెండాడేందుకు ఇప్పటికే రకరకాలుగా విమర్శలు చేస్తోంది. రిజర్వేషన్ల గండం ఎలా గట్టెక్కుతారన్నది కూడా ఇక్కడ ముఖ్యమే. చావోరేవో తేల్చుకునేందుకు రేవంత్ రెడ్డి సిద్ధం కావాల్సిన తరుణమిది. రానున్న ఎన్నికలో ఎక్కడ ఓటమిపాలైనా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠకే భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. జూబ్లీహిల్స్‌కు సంబంధించి ఓ వైపు అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తూనే మరోవైపు కాంగ్రెస్‌కు తిరుగులేదన్న సంకేతాలు పంపేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇకపోతే జూబ్లీహిల్స్ రాజకీయం క్షేత్రస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ఉప ఎన్నికల పోరును కార్యక్షేత్రంలోనే తేల్చుకునేందుకు సమాయత్తమవుతున్నాయి. విపక్ష బిఆర్ఎస్ కూడా ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమయ్యింది. అందువల్ల బిఆర్ఎస్ ఈ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడబోతున్నది. కాంగ్రెస్ వైఫల్యాలనే ఎక్కువగా ప్రచారానికి ఉపయోగించుకోనుంది. ఇక్కడ గెలవడం ద్వారా ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా కార్యాచరణ సిద్ధం చేసుకుంటోంది. ఇక్కడ విజయం సాధించి తెలంగాణలో ఇక బిజెపి, కాంగ్రెస్‌లకు స్థానం లేదని నిరూపించాలన్న పట్టుదలతో బిఆర్ఎస్ ఉంది. మరోవైపు ఈ ఉపఎన్నికకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్త మవుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు వ్యూహరచన లో తలమునకలై ఉన్నాయి. ఎలాగైనా సరే సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో బిఆర్ఎస్, ఈ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భాజపా భావిస్తోంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పట్టు సాధించేందుకు పావులు కదుపుతోంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ తమ అభ్యర్థులు ఎవరన్నది బహుశా ఎన్నికల ప్రకటన వచ్చే వరకు నానబెట్టడం ఖాయం.

# శ్రీరాం సాగర్‌కు భారీగా వరదనీరు



నిజామాబాద్, : ఉత్తర తెలంగాణ వరప్రదాయనిగా పేరుగాంచిన శ్రీ రామసాగర్ ప్రాజెక్టు కు భారీగా వరదనీరు చేరుతోంది. ఎగువన గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్ర బాబ్లీ, విష్ణుపురి, మాలేగావ్ ప్రాజెక్టుల నుండి ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి 89,466 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 80.501 టిఎంసిలు ఉండగా శనివారం మధ్యాహ్నం వరకు 1082.30 అడుగులు 51.659 టిఎంసిలుగా ఉందని ప్రాజెక్టు ఎ.ఇ.ఇ.రవి తెలిపారు. ప్రధాన కాలువ కాకతీయ ద్వారా 4,625 వేల క్యూసెక్కులు, మంచి నీటి అవసరాలకు మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కులు, అలీ సాగర్ ఎత్తిపోతల పథకానికి 180 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 541 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. గత ఏడాది

## జలకళ సంతరించుకున్న ప్రాజెక్ట్

ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1081.10 అడుగులు 48.071 టిఎంసిలుగా ఉందని.. జూన్ 1 నుండి ఇప్పటివరకు 46.930 టిఎంసిల నీరు వచ్చి చేరిందని వివరించారు. జూన్ 1 నుండి ఇప్పటివరకు 8.937 టిఎంసీ ల నీరు విడుదల చేశామని అధికారులు తెలిపారు.గోదావరి నదిలో భారీగా వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి నదీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.చక్రపాణి తెలిపారు.

# ముంబైలో భారీ వర్షంతో అతలాకుతలం

## వరదలు ముంచెత్తడంతో జనం అవస్థలు

ముంబై, : భారీ వర్షాలు ముంబైని ముంచెత్తుతున్నాయి.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శనివారం వరదలు ముంబైని అతలాకుతలం చేశాయి. వీధులు, రోడ్లపై భారీ ఎత్తున వరద నీరు నిల్చిపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. విక్రోలీ పార్క్ సైట్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఇద్దరు చనిపోయారు.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. శనివారం భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరోవైపు భారీ వర్షాలతో లాతోర్ జిల్లా వణికిపోతోంది. జిల్లాలో టెర్నా, మంజారా నదుల ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. భారీ వరద ముంపు ఉన్నందున నది పరివాహక ప్రాంతంలో ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. లాతూర్ జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఒఃఉ) రెడ్ అలర్ట్ జారీ జారీ చేసింది. శనివారం తెల్లవారుజామున 1 గంటల నుంచి4 గంటల మధ్య ముంబైలో అత్యంత భారీ వర్షపాతం నమోదైంది.పశ్చిమ ,తూర్పు శివారు ప్రాంతాలు అత్యధికంగా దెబ్బతిన్నాయి. పశ్చిమాన మరోల్ ఫైర్ స్టేషన్ లో 207 మిమీ,నారియల్వాడి స్కూల్, శాంటాక్రూజ్ 202 మిమీ వర్షపాతం నమోదు అయింది. తూర్పున ఠాగూర్ నగర్ స్కూల్, విక్రోలి 196 మిమీ , బిపి ఆఫీస్, విక్రోలి195 మిమీ లవర్షం కురిసింది.

# భారీ వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి...

జలాశయాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, నీటి విడుదలపై కలెక్టర్లు క్షేత్రస్థాయి సిబ్బందికి ముందస్తు సమాచారం ఇవ్వాలని రేవంత్ తెలియజేశారు.ర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని, నగర, పురపాలక, గ్రామాల పరిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. వైద్యారోగ్యశాఖ అధికారులు తగినన్ని ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులతో చెప్పారు. హైదరాబాద్ లో ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలని, జిహెచ్ఎంసి, హైడ్రా, ఎస్డిఆర్ఎఫ్, అగ్ని మాపకశాఖ తక్షణమే స్పందించాలని రేవంత్ రెడ్డి కోరారు.

# యువతకు వల వేసిన బీహార్ సిఎం

మొదటిపేజీ తరువాయి...

యువత భవిష్యత్తు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని నిర్ణయించినట్లు- నితీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆయన 2020లో ఇచ్చిన ఏడు హామీల్లో.. యువతకు ఉపాధి కల్పించడం కూడా ఉంది. గతంలో 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు అందిస్తామని ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని నితీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'మేము మరోసారి అధికారంలోకి వస్తే.. కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించాలని లక్ష్యంగా పెట్టు-కున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కు, స్వయం ఉపాధి పొందేవారికి ప్రభుత్వం వివిధ సౌకర్యాలను అందించడం ద్వారా ప్రోత్సహిస్తుంది. అలాగే కొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందివ్వడం జరుగుతుంది. ప్రత్యేకించి పరిశ్రమలను ప్రోత్సహించడానికి వాటికందించే మూలధన సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ, జిఎస్‌టి కోసం అందించే ప్రోత్సాహక మొత్తాన్ని రెట్టింపు చేస్తాం. పరిశ్రమల స్థాపనకు అన్ని జిల్లాల్లో భూమిని అందిస్తాం. అలాగే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు భూమిని ఉచితంగా అందిస్తాం అని నితీష్ కుమార్ తెలిపారు. బీహార్ యువత ఎంతో నైపుణ్యం కలిగినవారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం.. వారి భవిష్యత్తు భద్రత కోసం చర్యలు తీసుకోవడం అవసరం అని నితీష్ కుమార్ పేర్కొన్నారు.

# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

మొదటిపేజీ తరువాయి...

కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు.రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పా టు- చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా.. వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణించాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంగా టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థం కలిగిన దేశమే..! వీరి భేటీ- సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణం లో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

# సరోగసి పేరుతో శిశు విక్రయాలు

మొదటిపేజీ తరువాయి...

ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు.. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు- నమ్రత ఒప్పుకొన్నారు. ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడ లో ఫెర్టిలిటీ- సెంటర్‌ను స్థాపించారు. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. తన రెండవ కుమారుడు జయం తికృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు వసూలు చేశారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారు. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపారు. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించారు. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నమ్రత మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. -టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా..నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్‌కరుణ కీలకంగా వ్యవహరించారు. అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేసేవారు. సరోగసి కేస్ షీట్లు- మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచేవారు. కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సులో వీటిని భద్రపరిచారు. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని హామీఇచారు. అక్కడే తేడా కొట్టడంతో డొంకంతా కదిలింది.

# తెలంగాణకు భారీ వర్షసూచన

మొదటిపేజీ తరువాయి...



జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరో పదకొండు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసి.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో 3రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. జిల్లాలోని పలు జిల్లాల్లో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపిలేకుండా వాన పడుతున్నది. దీంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. సిరికొండ మండలం లో చికమాగన్ వాగు ఉప్పొంగింది. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నార్నూర్, గాదిగూడ మండలాల్లో లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలలో వర్షపునీరు చేరి జలమయమయ్యాయి. గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకారికే, అర్జుని, దాబా, మేడిగూడ, చిత్తగూడ, నార్నూర్‌లోని బాబేర్ఝరి ప్రధాన రహదారులపై లో లేవల్ కల్వర్టులపై వరద నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి ఉమ్మడి మండలంలోని జనం ఇండ్లకే పరిమితమయ్యారు. అత్యవసర సమయంలోనే బయటికి రావాలని, సమస్యలుంటే నేరుగా సంబంధిత శాఖ లేదా డయల్ 100కి సమాచారం అందించాలని నార్నూర్ సీఐ పేందూర్ ప్రభాకర్ తెలిపారు. ఉట్నూరు మండలం దంతనపల్లి వద్ద రోడ్డుపై చెట్లు- కూలిపడిపోయింది. దీంతో ఉట్నూరు నుంచి జన్నారం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్ట్ కు భారీగా వరద చేరడంతో గేట్లు- ఎత్తారు. వరద తాకిడితో ఏడుపాయల వనదుర్గా అమ్మవారి దేవాలయాన్ని మూసేశారు. మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా మాత ఆలయాన్ని పూజారులు, అధికారులు మూసివేశారు. సింగూరు ప్రాజెక్టు గేట్లు- ఎత్తడంతో అమ్మవారి ఆలయం వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ఉధృతి తగ్గిన తర్వాత ఆలయాన్ని తెరుస్తామని అధికారులు తెలిపారు. అప్పటి వరకూ రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతాయని వెల్లడించారు. ఏటా భారీ వరద పో-టె-త్తడంతో అమ్మవారి ఆలయాన్ని ఇలా మూసివేస్తారు.

# 18న జిల్లాకు వస్తున్న రెజంగ్ల రజ్ కలశ యాత్రను విజయవంతం చేయాలి



పెద్దపల్లి ప్రతినిధి,ఈనెల 18న పెద్దపల్లిలో చేరుకుంటున్న రెజంగ్ల రజ్ కలశ యాత్రను విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ అధ్యక్షతన యాదవ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో పత్రిక సమావేశంలో కోరారు. అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తమ్మడబోయిన ఓదెల యాదవ్ మాట్లాడుతూ జాతీయ కమిటీ దేశవ్యాప్తంగా రెజంగ్ల రజ్ కలశ యాత్ర ఏప్రిల్ 13న బీహార్లో ప్రారంభమై వివిధ రాష్ట్రాలలో కొనసాగిస్తూ ఈనెల 9న తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించడం జరిగిందన్నారు.

ఇట్టి యాత్ర 18న సోమవారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లి జిల్లాలో ప్రవేశించి 11 గంటలకు పెద్దపల్లి జెండా చౌరస్తా నుండి యాత్రగా పెద్దపల్లి బస్టాండ్ వరకు కొనసాగుతుందని చెప్పారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న యాదవ కుల బాంధవులు అందరూ పెద్దపల్లి జెండా చౌరస్తా చేరుకొని యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, యువజన విభాగం మాజీ జిల్లా అధ్యక్షుడు రాజం మహంత కృష్ణ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి ధారవేణి పోచం యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని ప్రతిమకు పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు.

# ఆరుగురుని సురక్షితంగా రక్షించిన జిల్లా యంత్రాంగం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్ మరియు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
- సురక్షితంగా బాధితులని రక్షించిన డిడిఆర్ఎఫ్ బృందం



ఆదిలాబాద్ , రిపబ్లిక్ హిందుస్థాన్ :

శనివారం రోజు ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కారణంగా గుడిహత్నూర్ మండలం సీతగొంది గ్రామం జాతీయ రహదారి వద్ద ఓ ఇంటిలో ఉదయం నుండి గాయక్వాడ్ గణేష్ కుటుంబంలోని సభ్యులు ఆరుగురు (ముగ్గురు ఆడవారు, ఇద్దరు మగవారు, ఒక పిల్లవాడు) చిక్కుకోవడంతో, జిల్లా కలెక్టర్ రాజర్షి షా మరియు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఘటన స్థలానికి చేరుకొని డిడిఆర్ఎఫ్ బృందాలను పిలిపి రెస్క్యూ బృందంచే చిక్కుకున్న బాధితులను సురక్షితంగా బయటకు తీశారు.

వారిని వారి కుటుంబ సభ్యులకు ఆదిలాబాద్ కి సురక్షితంగా తరలించే ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు .

## అత్యవసర సహాయక చర్యల కోసం టోల్‌ఫ్రీ నంబర్లు – ప్రజలకు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి

రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ :

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో, ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్‌ను మున్సిపాలిటీ టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజలు తక్షణ సహాయం, ఫిర్యాదుల పరిష్కారం కోసం క్రింది నంబర్లకు సంప్రదించవచ్చునని ఆయన సూచించారు:



⇒ జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 1800 425 1939

⇒ మున్సిపాలిటీ టోల్‌ఫ్రీ నంబర్: 94921 64153

ఈ నంబర్లకు కాల్ చేసి తమ సమస్యలను తెలియజేయడం ద్వారా వెంటనే స్పందనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఇప్పటికే ఆదేశించామని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, భారీ వర్షాల నేపథ్యంలో ఎవ్వరూ అవసరం లేకుండా బయటకు రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే తగిన జాగ్రత్తలతో బయటకు రావాలని సూచించారు. వర్షం తగ్గే వరకు తగిన భద్రతా చర్యలు తీసుకుంటూ, ప్రభుత్వ సహాయ కేంద్రాల నుండి అందించే సమాచారం, సూచనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇచ్చోడ గిరిజన ఆశ్రమ పాఠశాల,కళాశాల ను సందర్శించిన జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ

⇒ ఇచ్చోడ గిరిజన ఆశ్రమ పాఠశాల,కళాశాల ను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ :

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇచ్చోడ గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలోకి వరద నీరు చేరడంతో శనివారం జిల్లా జిల్లా పాలనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి లు సందర్శించి పరిశీలించారు.

TTWR జూనియర్ కళాశాల, పాఠశాల ప్రహరీ గోడ గతం లో కూలిపోవడం వలన ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి వాగు ఉధృతంగా ప్రవహించడం తో ప్రహరీగోడ లేదందునా స్కూల్ ఆవరణలోనికి వర్షం నీరు రావడం జరిగింది . ఈ సందర్భంగా ప్రస్తుతం వరుణదేవుడు కరుణించడం తో నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెండవ ఫ్లోర్ లోకి మార్చడం జరిగింది.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే ప్రహరీగోడ నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వర్షాకాలం పూర్తి కాగానే యుద్ధ ప్రాతిపదికన ప్రహరీగోడ ను నిర్మించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.

ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమాచారం అందించాలని తహశీల్దార్ సత్యనారాయణను కలెక్టర్ ఆదేశించారు .




# అదిలాబాద్‌లో దొంగతనాల ముఠా నాయకుల అరెస్టు

అదిలాబాద్ జిల్లా, ఆగస్టు 16, 2025:

మావల పోలీసులు తెలంగాణ, మహారాష్ట్రలలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు ముఠా నాయకులను అరెస్టు చేశారు. నిందితులపై ఇప్పటికే 25కి పైగా కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. అదిలాబాద్ జిల్లాలో తొలిసారిగా BNS 313 సెక్షన్‌ను అమలు చేస్తూ, గ్యాంగులను ఏర్పాటు చేసి నేరాలకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేసినట్లు డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.

డిఎస్పి తెలిపిన వివరాల ప్రకారం A1) చౌహాన్ రవి, 34 ఏళ్లు, డ్రైవర్, ఆగస్టు 16, 2025న అరెస్టు చేసినట్లు , ఇతను అలవాటు పడిన నేరస్థుడు, ముఠా నాయకుడని తెలిపారు . A2) సుఖ్‌దేవ్ సన్నీ, 25 ఏళ్లు, కూలీ, ఆగస్టు 14, 2025న అరెస్టు చేసినట్లు, ఇతను ముఠా నాయకుడని తెలిపారు . A4) మైకల్వార్ సాయినాథ్, 20 ఏళ్లు, ఆగస్టు 12, 2025న PT వారెంట్‌పై హాజరు., A3) షోహెల్ @ షోహెబ్, A5) అమ్ము, A6) కరణ్ @ గజానాద్. పరారిలో ఉన్నట్లు తెలిపారు .




నిందితుల వద్ద నుండి ₹9,500 నగదు, మూడు మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు .

కేసు వివరాలు: మే 8, 2025న టెక్కుల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నం. 198/2025ను BNS సెక్షన్లు 331(3), 305 కింద నమోదు చేశారు. మావల సీఐ కర్రె స్వామి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, మావల ఎస్ఐ ప్రవీణ్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి, ముఠా నాయకులను అరెస్టు చేశారు. చౌహాన్ రవి దుర్గానగర్ దోపిడీలో దొంగిలించిన ఆస్తిని నాందేడ్‌లో విక్రయించినట్లు ఒప్పుకున్నాడు.

పోలీసు చర్యలు: ఈ కేసులో BNS 313 సెక్షన్‌ను అమలు చేస్తూ, ఏడు సంవత్సరాల వరకు కఠిన శిక్ష విధించే అవకాశం ఉందని డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. నేరస్థులపై PD యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకోవచ్చని హెచ్చరించారు.

ఈ కేసును విజయవంతంగా చేదించిన మావల సీఐ, సిసిఎస్ సీఐ, ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఇచ్చోడలో జోరు వాన



- జలమయమైన విధులు
- కోతకు గురైన రోడ్లు
- ఇళ్లలోకి చేరిన వరద నీరు
- లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్







రిపబ్లిక్ హిందుస్థాన్ , ,ఇచ్చోడ 16: శనివారం ఇచ్చోడా మండలంలో భారీ వర్షం నమోదయింది. దీంతో మండలంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు వీరుల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరడంతో సామాన్య ప్రజలు అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. శుక్రవారం రాత్రి నుండి శనివారం మధ్యాహ్నం వరకు ఎడతెరపిలేని వర్షం కురవడంతో నజీవన మతలకు తలమైంది. చిరు వ్యాపారులు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల తారు రోడ్డు కోతకు గురి కావడంతో వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలోకి పెద్ద ఎత్తున వరద నీరు చరడంతో బాలికలు ఆందోళన చెందారు. గురుకుల బాలికల విద్యాలయానికి సమీపంలోనే ఓ చిన్నపాటి వాగు ఉండడంతో ఏకధాటిగా ఏకధాటిగా కురిసిన వర్షానికి ఒరేయ్ ఉప్పొంగింది. బాలికల గురుకుల పాఠశాల ఒర్రెకు సమీపంలోనే ఉండడంతో వరద నీరంతా బాలికల పాఠశాలలోకి చేరి తలపించింది. పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుండడంతో జరుగుతుందోనని బాలికలు ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొంది. అదేవిధంగా పలు వీధుల్లో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో సామాన్య ప్రజలు నాన్న తంటాలు పడ్డారు. పలు వీధుల్లోనే ఇండ్లలోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో సామాన్య ప్రజలు అందువలన చెందాల్సి వచ్చింది. భారీ వర్షం నేపథ్యంలో జలమాయమైన ప్రాంతాలను సందర్శించడానికి స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మండల కేంద్రంలో పర్యటించారు. బాలికల గురుకుల పాఠశాలలో చేరిన వరద నీటిని పరిశీలించారు. వసతి గృహం లోనే బాలికలకు ధైర్యాన్ని ఇచ్చారు. బాలికలతో మాట్లాడే ఆందోళన చెడ్డోద్దని భరోసా కల్పించారు. వరద నీరు ఇళ్లలోకి చేరిన వీధుల్లో సూర్య సుడిగాలి పర్యటన చేపట్టి బాధితులకు అండగా ఉంటామన్నారు. సామాన్య ప్రజలకు నిత్యవసర సరికి సరుకుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు. ఓ తారు తారు రోడ్డు కోతకు గురై అస్తవ్యస్తంగా మారింది. ఎమ్మెల్యే సందర్శించి పేరుకుపోయిన మట్టిని వెంటనే తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలసంబంధిత అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు నేపథంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.











## గ్రామస్థుల అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

**వాగు ఉధృతి పెరగడంతో చిక్కుకుపోయిన యువకులు**

**ఆర్తనాదాలకు స్పందించిన స్థానికులు**

రిపబ్లిక్ హిందుస్థాన్ , : మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం బుగ్గచెరువులో శనివారం ప్రాణాపాయం నుంచి నలుగురు యువకులు తప్పించుకున్నారు. చేపలు పట్టేందుకు వాగు అవతలికి వెళ్లిన వారు వర్షం కారణంగా ఒక్కసారిగా వాగు ఉధృతి పెరగడంతో చిక్కుకుపోయారు. ప్రాణభయంతో సహాయం కోసం అరిచిన యువకుల కేకలు వినిపించగానే సమీప గ్రామస్థులు అక్కడికి చేరుకున్నారు. తాళ్లను వాగులో వదిలి, ధైర్యంగా ముందుకు సాగి ఆ నలుగురినీ ఒక్కొక్కరిని ఒడ్డుకు చేర్చారు. వారి చొరవ, అప్రమత్తత వల్ల పెద్ద ప్రమాదం తప్పింది.ప్రజల భద్రత కోసం అధికారులు మళ్లీ మళ్లీ హెచ్చరిస్తున్నారు. వర్షాలు కొనసాగుతున్నందున వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని



సూచించారు. నిర్లక్ష్యం ప్రాణాలను ప్రమాదంలో పడేస్తుందని అధికారులు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఘనంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క జన్మదిన వేడుకలు

రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ : ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క జన్మదిన వేడుకలు శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని సుగుణక్క క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సుగుణక్క దంపతులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ,ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తున్న సుగుణక్క సేవా భావం అందరికీ ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు. పార్టీ పటిష్టం కోసం ఆమె కృషి అమూల్యమని తెలిపారు. తన పుట్టినరోజు వేడుకలకు వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి సుగుణక్క ధన్యవాదములు తెలిపారు. ఈ వేడుకల్లో పలు



మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**పిల్లల కృష్ణవేషాలు, గోపికల అలంకారాలు**

**ఆటపాటలతో సందడి**

**పండుగ వాతావరణంలో గ్రామాలు**

రిపబ్లిక్ హిందుస్థాన్ , కాగజ్నగర్ : కాసిపేట మండల పరిధిలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలు, తాండాలు, గ్రామాల్లోని పిల్లలకు కృష్ణ, గోపికల వేషధారణలు వేయించగా ఆ దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు కృష్ణునిలా బాసూరి పట్టుకొని, మకరందపు కిరీటం ధరించి, మకరందపు గిన్నెలతో ఆడిపాడుతుండగా భక్తులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారులు ముద్దుగుమ్మల వేషాలలో పాల్గొనగా పెద్దలు వారిని ప్రోత్సహించారు. గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కీర్తనలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామాల్లో సాంప్రదాయంగా నిర్వహించే ఉరి కొలాట కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్థానిక యువకులు కృష్ణ లీలలను జ్ఞాపకం చేసుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు కీర్తనలు పాడుతూ భక్తి రసాన్ని పంచారు. చిన్నారుల వేషధారణలు చూసిన పెద్దలు ఉత్సాహంతో చప్పట్లతో అభినందించారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో క్షణాలను



కెమెరాల్లో బంధించుకున్నారు. కాసిపేట మండలం అంతటా కృష్ణాష్టమి శోభాయమానంగా సాగింది.

## అడవి పంది దాడిలో రైతు మృతి

**ఇద్దరికి గాయాలు**
**భయాందోళనలో గ్రామస్తులు**

రిపబ్లిక్ హిందుస్థాన్ , : కన్నెపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతు దాగామ రామయ్య (60)పై శనివారం ఉదయం అడవి పంది దాడి చేసి ప్రాణం తీసింది. పత్తి చేనులో పంటను చూసుకుంటూ ఉండగా ఆకస్మికంగా దాడి చేసిన పంది, రామయ్యను అక్కడికక్కడే మృతిచెందేలా చేసింది. ఈ ఘటనకు ముందు అదే పంది గ్రామ పరిధిలో గుండ్ల చిరంజీవి, మేకల బాపు అనే ఇద్దరిపై కూడా దాడి చేసింది. గాయాలపాలైన వారిని సహగ్రామస్తులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. అడవి పందుల ఆవిర్భావంతో రైతులు చేనుల్లో పనిచేయడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొంది. స్థానికులు అటవీశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

